క్లుప్తంగా

3న దశాబ్ది ఉత్సవాలు

నల్లగొండ టౌన్ : పట్టణంలోని యూటీఎఫ్ భవన్‌లో ఈనెల 3న తెలంగాణ సాహితి ఉమ్మడి నల్లగొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే దశాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని సాహితి జిల్లా అధ్యక్షుడు కుక్కడాల గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి డా.మహ్మద్ హుస్సేన్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానికంగా నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ దశాబ్ది ఉత్సవాలకు సాహితీవేత్త సుంకిరెడ్డి నారాయణరెడ్డి, కె.ఆనందచారి, బండారు సుజాత, తదితరులు ముఖ్యఅతిథులుగా హాజరుకానున్నట్లు తెలిపారు.

మాజీ మంత్రి హరీష్‌రావును కలిసిన మాజీ ఎమ్మెల్యేలు


హరీష్‌రావుతో మాజీ ఎమ్మెల్యేలు

నకిరేకల్ : దీపావళి సందర్భంగా హైదరాబాద్‌లో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావును నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శుక్రవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు మాజీ ఎమ్మెల్యేలు రవీంద్రకుమార్, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, పైళ్ల శేఖర్‌రెడ్డి కలిశారు.

కాంగ్రెస్ సేవా దళ్ పట్టణ అధ్యక్షుడిగా సత్యనారాయణ

చండూరు : పట్టణానికి చెందిన నల్ల సత్యనారాయణగౌడ్‌ను కాంగ్రెస్ సేవా దళ్ పట్టణ అధ్యక్షుడిగా నియమిస్తూ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ శుక్రవారం ప్రకటించారు. ఈ సందర్భంగా గాంధీభవన్‌లో సత్యనారాయణకు ఆయన నియామక పత్రం అందజేశారు. ఎన్నికకు సహకరించిన నాయకులకు సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు.

విజేతలను స్ఫూర్తిగా తీసుకోవాలి


ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన వారిని సన్మానిస్తున్న గ్రామస్తులు

చిట్యాల : కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించి విజేతలుగా నిలిచిన యువతి, యువకులను నిరుద్యోగులు స్ఫూర్తిగా తీసుకొని అనుకున్న లక్ష్యాలను సాధించాలని గ్రంథాలయ గ్రామ శాఖ అధ్యక్షుడు అనుముల శ్రీనువాస్ అన్నారు. మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో ఇటీవల ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఉద్యోగాలు సాధించిన ఏడుగురిని గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని సత్కరించి మాట్లాడారు. ఉద్యోగాలు సాధించి సన్మానం పొందిన వారిలో మహ్మమద్ ఆరీఫ్, గోపగోని శ్రీనివాస్, జమాల్‌పురి రామోజీ, గాదరి స్వప్న, కుంభం రజిత, గోపగోని స్వప్న, గోపగోని ఉజ్వల ఉన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సభ్యులు గరిషె అంజయ్య, వెల్లంకి లక్ష్మణాచారి, గ్రామస్తులు గోపగోని నర్సింహ, కుంభం భాషయ్య, గాదరి విష్ణు, బాజ మురళి తదితరులు పాల్గొన్నారు.

చెక్కు అందజేత

మునుగోడు : మండలంలోని కిష్టాపురం గ్రామానికి చెందిన బూజునూరి యాదగిరిరెడ్డికి మంజూరైన రూ.44వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శుక్రవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మునుకుంట్ల పరమేష్, భీమనపల్లి ఎల్లయ్య, వేముల యాదగిరి, మునుకుంట్ల అంజయ్య, మాలుగు శ్రీను, సురిగి రాఘవులు, జాజుల లింగస్వామి, పంతంగి పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణ కమిటీ ఎన్నిక

చిట్యాల : మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో నిర్మించనున్న అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణ కమిటీ కార్యవర్గాన్ని శుక్రవారం గ్రామంలో ఎన్నుకున్నారు. కమిటీ గౌరవ అధ్యక్షుడిగా బంగారు రుద్రముఖచారి, అధ్యక్షుడిగా గరిషే నర్సింహ, ఉపాధ్యక్షుడిగా దోర్నాల సంజీవ, ప్రధాన కార్యదర్శిగా గోదాసు శ్రీనివాస్, కార్యదర్శులుగా పగిల్ల శేఖర్, రెడపాక చంద్రశేఖర్, కోయగూర సాయినరేష్, కోశాధికారిగా పగిల్ల భిక్షం, కార్యనిర్వాహక అధ్యక్షుడు, సోషల్ మీడియా కన్వీనర్‌గా దోర్నాల శివ, కార్యవర్గ సభ్యులు దాచేపల్లి రమేష్, పిల్లి విజయ్, అనుమలు సాయినాథ్ కుమార్, రెడాపాక కిషోర్, పంతంగి వసంత్‌కుమార్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సభ్యులు కోయగూర లింగస్వామి, అనంతుల నర్సింహ, రాగిచెడు రాములు, బొడిగె రామస్వామి, ఆకుల మహేష్, ప్రణయ్ పాల్గొన్నారు.

వల్లభాయ్ పటేల్ జయంతి

శాలిగౌరారం : మండలంలో సర్దార్ వల్లభాయ్‌పటేల్ జయంతిని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల నాయకుడు చామల వెంకటరమణారెడ్డి నేతృత్వంలో వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గూని వెంకటయ్య, ఆకుల శ్రీను, మొగుళ్ల శ్రీను, కర్నాటి కృష్ణ, పెంబెళ్ల శ్రీను, దొంతూరి శంకర్, కృష్ణమూర్తి, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోళ్లను వేగంగా పూర్తి చేయాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ రూరల్ : ధాన్యం కొనుగోళ్లను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. శుక్రవారం నల్లగొండ పట్టణ పరిధిలోని ఆర్జాలబావి పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. ఎంత ధాన్యం నిల్వ ఉంది, రోజు ఎన్ని లారీల ధాన్యాన్ని ఎగుమతి చేస్తున్నారు, ఇటీవల కురిసిన వర్షానికి ఏమైనా ధాన్యం తడిసిందా అని రైతులు, అధికారులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం ఎగుమతి ఆలస్యమవుతుందని రైతులు కలెక్టర్‌కు చెప్పడంతో వెంటనే రోజు 10లారీల ధాన్యాన్ని ఎగుమతి చేయాలని, అందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులు నష్టపోకుండా సెంటర్ నిర్వాహకులు వారికి సరైన సూచనలు చేయాలన్నారు. ఆమె వెంట కేంద్రాన్ని పరిశీలించిన వారిలో సొసైటీ చైర్మన్ ఆలకుంట్ల నాగరత్నంరాజు, డీఎస్‌ఓ వెంకటేశ్వర్లు, డీఎం హరీష్, డీసీఓ పత్యా నాయక్, సీఓ అనంతరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ధాన్యం ఆరబెట్టుకుని తీసుకురావాలి

నకిరేకల్ : కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని ఆరబెట్టుకుని తీసుకురావాలని కలెక్టర్ ఇలా త్రిపాఠీ అన్నారు. శుక్రవారం నకిరేకల్ శివారులోని చీమలగడ్డలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆమె సందర్శించారు. కేంద్రం వద్ద నిల్వలు ఉన్న ధాన్యం రాశులను పరిశీలించి తేమ శాతాన్ని చెక్ చేశారు. అనంతరం రైతులతో మాట్లాడారు. ధాన్యం కొనుగోళ్లలో రాష్ట్రంలో మన జిల్లా ప్రథమ స్థానంలో ఉన్నందున కొనుగోళ్లు చేసిన ధాన్యం ఎప్పటికప్పుడు ఎగుమతులు జరిగేలా మిల్లర్స్‌తో చర్చలు జరిపాలని డీఎస్‌ఓను ఆదేశించారు. ఆమె వెంట డీఎస్‌ఓ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ జమురుద్దీన్, డీటీసీఎస్ జ్యోతి, పీఏసీఎస్ సీఈఓ లక్ష్మారెడ్డి, కేంద్రం ఇన్‌చార్జ్ నాగరాజు, రైతులు ఉన్నారు.


నల్లగొండ రూరల్ : రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి


శాలిగౌరారం : స్టాక్ పాయింట్ గోడౌన్‌లో ధాన్యాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ త్రిపాఠి

లారీల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి

కట్టంగూర్ : ధాన్యం ఎగుమతికి లారీల కొరత లేకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. శుక్రవారం మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో వర్షంతో తడిసిన ధాన్యాన్ని, ధాన్యం మ్యాచ్యూర్‌ను, పలు రికార్డులను ఆమె పరిశీలించి రైతు సమస్యలను అడిగి తెలుసుకొని మాట్లాడారు. ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలన్నారు. తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే ఎగుమతి చేయాలన్నారు. అనంతరం కట్టంగూర్‌లో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఆమె పరిశీలించి ఎన్యూమరేటర్లకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సివిల్ సప్లయ్ డీఎం హరీష్, డీఎస్‌ఓ వెంకటేశ్వర్లు, డీసీఓ పాచ్యానాయక్, తహసీల్దార్ గుగులోతు ప్రసాద్, డీటీసీఎస్ రాచకొండ జ్యోతి, మండల ప్రత్యేక అధికారి కోటేశ్వర్‌రావు, ఏఓ గిరిప్రసాద్, ఎంపీఓ చలపతి, సీఈఓ మల్లారెడ్డి, మానిటరింగ్ అధికారి సుమానంద్, ఆర్‌ఐ కుమార్‌రెడ్డి, సీహెచ్ చంద్రయ్య, రైతులు ఉన్నారు.

శాలిగౌరారం : ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేసి రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డు ఆవరణలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆమె శుక్రవారం పరిశీలించారు. వ్యవసాయ మార్కెట్‌యార్డులోని గోడౌన్ స్టాక్ పాయింట్‌ను సందర్శించి ధాన్యం నిల్వలను, నాణ్యతను పరిశీలించారు. వేగంగా దిగుమతులు జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం శాలిగౌరారం, వల్లాల గ్రామాలలో కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వేను తనిఖీ చేశారు. ఎన్యూమరేటర్లు చేస్తున్న సర్వే స్టిక్కరింగ్ పనులను పరిశీలించారు. కలెక్టర్ వెంట జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా మేనేజర్ హరీష్, డీసీఓ పత్యానాయక్, సహకార సంఘాల అసిస్టెంట్ రిజిస్ట్రార్ నాగేశ్వరరావు, తహసీల్దార్ యాదగిరి, ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి, ఎంపీఓ పద్మ, సిబ్బంది ఉన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర

- ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ : ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని, రైతులు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శుక్రవారం మండలంలోని కడపర్తి గ్రామంలో రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిర్వాహకులు వెంటనే మిల్లులకు తరలించాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు, మండల వ్యవసాయాధికారి జానిమియా, ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్‌మెంట్ అధ్యక్షుడు వాడపల్లి రమేష్, నిర్వాహకులు భూపతి శ్రీను, వాడపల్లి శ్రీనివాస్, తొడుసు సైదులు, ఏంపల్ల దశరథరెడ్డి, లక్ష్మణ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నకిరేకంటి ఏసుపాదం తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత

కేతేపల్లి : అనారోగ్యంతో ఇబ్బందులు పడే నిరుపేద కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ స్థాయిలో వైద్యసేవలు అందజేస్తుందని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండలానికి చెందిన బొల్క సింధు అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. దీంతో ఆమె వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి నుంచి ముందస్తుగా మంజూరైన రూ.1.75లక్షల ఎల్‌ఓసీ పత్రాన్ని శుక్రవారం నకిరేకల్‌లోని ఆయన నివాసంలో ఎమ్మెల్యే బాధిత కుటుంబ సభ్యులకు అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో బొల్క శివశంకర్, ఎ.వెంకన్న తదితరులు ఉన్నారు.


నకిరేకల్ : కడపర్తిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

ఉమ్మడి జిల్లా కబడ్డీ జట్టుకు విద్యార్థుల ఎంపిక


వంశీ


కృష్ణుడు

నకిరేకల్ : నాగార్జునసాగర్ నియోజకవర్గం తిరుమలగిరి మండల కేంద్రంలో జరిగిన ప్రభుత్వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్–14 కబడ్డీ విభాగంలో పట్టణంలోని ఏవీఎం ఎయిడెడ్ ఉన్నత పాఠశాలకు చెందిన కృష్ణుడు, వంశీ అనే విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉమ్మడి జిల్లా కబడ్డీ జట్టుకు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ కందాల స్వప్నారెడ్డి, పాఠశాల పీడీ నిమ్మల శంకర్‌గౌడ్ శుక్రవారం తెలిపారు. వారు త్వరలో ఆలేరు జరిగే ఉమ్మడి నల్లగొండ జిల్లా కబడ్డీ జట్టు తరపున పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల చైర్మన్ కందాల పాపిరెడ్డి, అడ్మినిస్ట్రేటర్ కందాల శ్రీకాంత్‌రెడ్డి, పీఆర్‌ఓ మిట్టా పూర్ణాచందర్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి అభినందించారు.

ఘనంగా సదర్ సమ్మేళనం


జ్యోతి ప్రజ్వలన చేసి సదర్ సమ్మేళనాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎంపీ బడుగుల, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మోహన్‌రెడ్డి


దున్నపోతు విన్యాసాలకు హాజరైన యాదవులు

రామగిరి (నల్లగొండ) : నల్లగొండలోని ఎన్జీ కళాశాల మైదానంలో గురువారం సదర్ సమ్మేళనాన్ని యాదవులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, గుమ్ముల మోహన్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. సదరు ఉత్సవాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడం హర్షణీయమని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పట్టణ ప్రాంతాలకే పరిమితమైన ఈ ఉత్సవం గ్రామీణ ప్రాంతాలకు కూడా వ్యాపించనుండడం శుభపరిణామమన్నారు. సదర్ వంటి కార్యక్రమాలతో ప్రజల్లో ఐక్యత ఏర్పడుతుందన్నారు. అనంతరం నిర్వహించిన దున్నపోతు, పోతురాజుల విన్యాసాలు అలరించాయి. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ జిల్లా అధ్యక్షుడు మద్ది శ్రీనివాస్‌యాదవ్, పిల్లి రామరాజుయాదవ్, అల్లి సుభాష్‌యాదవ్, గంగుల చందువంశీయాదవ్, గోవర్ధన్, ఏడుకొండలు, ఎడ్ల శ్రీనివాస్‌యాదవ్, గోగుల శ్రీనుయాదవ్, మామిడి పద్మ, కునుకుంట్ల రాజుయాదవ్, అల్లి వేణుయాదవ్, మల్లయ్యయాదవ్, వెంకన్న, శివలింగం తదితరులు పాల్గొన్నారు.


పోతరాజుల విన్యాసాలు

తడిసిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలి

చిట్యాల : ఐకేపీ కొనుగోలు కేంద్రాలలో వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి మద్దతు ధర అందజేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలో వర్షంతో తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చి వారం, పది రోజులు గడుస్తున్నా నేటికి కొనుగోలు చేయకపోవడంతో రైతులకు తీవ్రం నష్టం వాటిల్లిందన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు మల్లం మహేష్, మండల కార్యదర్శి అర్రూరీ శ్రీను, రైతు సంఘం మండల అధ్యక్షుడు లడే రాములు, నాయకులు కోనేటి రాములు, రూపని ఐద్దయ్య, లోడే విష్ణుమూర్తి, భిక్షం, చంద్రయ్య, పార్వతమ్మ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల పరిశీలన..

మండలంలోని వెలిమినేడు ధాన్యం కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యాన్ని బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు అర్రూరీ శ్రీశైలం పరిశీలించారు. ఆయన వెంట నాయకులు దేవిరెడ్డి సుధాకర్‌రెడ్డి, బొంతల రామకృష్ణారెడ్డి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

చిట్యాల : మండలంలోని పేరేపల్లి గ్రామానికి చెందిన బండ్ల మల్లేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో మృతుడు మల్లేష్ కూతురు రాధాతో కలిసి చదువుకున్న 2011–12 పదోతరగతి విద్యార్థులు బాధిత కుటుంబానికి రూ.31వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో అర్రూరీ శ్రీశైలం, షేక్ జహంగీర్, శ్రీశైలం, ఉయ్యాల శివ, మంకాల మహేష్, పులిపల్పుల శంకర్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల చేయూత..

మండలంలోని సుంకెనపల్లి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త యాకారి కృష్ణ భార్య వనజ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో బీఆర్‌ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో క్వింటా బియ్యం మృతురాలి కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

షార్ట్‌సర్క్యూట్‌తో గుడిసె దగ్ధం

చిట్యాల : మండలంలోని వెలిమినేడు గ్రామంలో గురువారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరిగుడిసె దగ్ధమైంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం .. గ్రామానికి చెందిన ఎర్ర శ్యామల భర్త చనిపోవడంతో తన పిల్లలతో కలిసి గ్రామంలోని ఓ పూరి గుడిసెలో నివాసం ఉంటుంది. శ్యామల చిట్యాల సమీపంలోని ఓ హోటల్‌లో కార్మికురాలుగా పనిచేస్తూ జీవనం సాగిస్తుంది. కాగా గురువారం హోటల్‌లో పనికి వెళ్లిన సమయంలో పూరిగుడిసెకు ప్రమాదశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి మంటలు అంటుకున్నాయి. దీంతో గుడిసెలోని నిత్యావసర వస్తువులతో పాటు ఇతర వంట సామగ్రి, దుస్తులు పూర్తిగా కాలిబూడిదయ్యాయి. ఈ సందర్భంగా సంఘటనా స్థలాన్ని తహసీల్దార్ కృష్ణనాయక్ సందర్శించి బాధితురాలికి తక్షణ ఆర్థికసాయంగా రూ.10వేలు అందజేశారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నల్లగొండ : ఉమ్మడి జిల్లాలోని 33బీసీ గురుకుల పాఠశాలలు, ఇంటర్, డిగ్రీ విద్యార్థిని, విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేయడం హర్షణీయమని బీసీ గురుకుల ఉమ్మడి జిల్లా ప్రాంతీయ సమన్వయ అధికారి బి.సంధ్య శుక్రవారం అన్నారు. ఈ సందర్భంగా బీసీ గురుకుల విద్యార్థిని, విద్యార్థులు ఆ పాఠశాలల్లో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు.


పాలాభిషేకం చేస్తున్న విద్యార్థినులు

నిబంధనల ప్రకారం సర్వే చేయాలి


నకిరేకల్ : 6వ వార్డులో గృహ గుర్తింపు సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్ త్రిపాఠి


గట్టుపల్ మండల కేంద్రంలో సర్వేను పరిశీలిస్తున్న ఆర్డీఓ శ్రీదేవి

నకిరేకల్ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేను నిబంధనల ప్రకారం సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. నకిరేకల్ మున్సిపాలిటీలోని 6వ వార్డులో జరుగుతున్న గృహాల గుర్తింపు సర్వే శుక్రవారం ఆమె పరిశీలించారు. సర్వే జరగుతున్న వారి ఇళ్లకు వెళ్లి ఎలా నమోదు చేస్తున్నారన్న విషయాలపై ఆరా తీశారు. సర్వే అంటే ఏమిటి? ఎందుకు చేస్తున్నారో మీకు తెలుసా అని ఇంటి యజమానులను ప్రశ్నించారు. జిల్లా వ్యాప్తంగా శుక్రవారం నుంచి 3వ తేదీ వరకు గృహాల గుర్తింపు సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 6వ తేదీ నుంచి 74గళ్లతో కూడిన సర్వే ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. ఆమె వెంట నకిరేకల్ మున్సిపల్ కమిషనర్ బాలయ్య, తహసీల్దార్ జమురుద్దీన్, ఆర్‌అండ్‌బీ ఏఈఈ సంతోష్ తదితరులు ఉన్నారు.

సర్వే పరిశీలన

చండూరు (గట్టుప్పల్) : గట్టుప్పల్ మండల కేంద్రంలో ఇంటింటి సర్వేకు సంబంధించిన పలు కార్యక్రమాలను ఆర్డీఓ శ్రీదేవి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో సిబ్బంది ఇంటింటిని గుర్తించి స్టిక్కర్లు వేశారు. నవంబర్ 6నుంచి 18 వరకు సర్వే కొనసాగుతుందని ఆమె తెలిపారు. సర్వేను పగడ్బందీగా నిర్వహించాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాములు, ఎంఈఓ అమృతాదేవి, తహసీల్దార్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ నరసింహ, కార్యదర్శి షఫీ, ఫీల్డ్‌అసిస్టెంట్ కమ్మ శ్రీనివాస్, పంచాయతీ సిబ్బంది బాణావతి సురేష్‌నాయక్ పాల్గొన్నారు.

మునుగోడు : ప్రభుత్వం త్వరలో చేపట్టనున్న సమగ్ర కుటుంబ సర్వేకు సంబంధించిన ఏర్పాట్లు శుక్రవారం మండల వ్యాప్తంగా ప్రారంభమయ్యాయి. ముందుగా అంగన్‌వాడీ సిబ్బంది, వీఓఏ, కార్యదర్శులు ఇంటింటికి వెళ్లి ఓ స్టికర్ అంటించి నూతన ఇంటి నంబర్‌తో పాటు యజమాని పేరు గుర్తించి ఆ స్టికర్‌పై వ్రాసి వెళ్తున్నారు. ఆ నెంబర్ ఆధారంగా ఈనెల 6నుంచి సర్వే సిబ్బంది ఇంటికి వెళ్లి సర్వే చేయనున్నారు.

చిట్యాల : గ్రామాలలో ఈనెల 6నుంచి చేపట్టనున్న సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలంతా సహకరించాలని తహసీల్దార్ కృష్ణానాయక్ అన్నారు. మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో శుక్రవారం నుంచి ప్రారంభమైన ఇళ్ల గుర్తింపు కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మూడు రోజుల పాటు గ్రామాలలో ఇళ్ల గుర్తింపు చేసి, అనంతరం పూర్తిస్థాయి సర్వేను చేపట్టనున్నట్లు వెల్లడించారు. మండలంలో 90మంది ఎన్యూమరేటర్లను, 9మందిని పర్యవేక్షులుగా మండల స్థాయి అధికారులను నియమించినట్లు ఆయన వెల్లడించారు.

వైద్యశిబిరం ఏర్పాటు అభినందనీయం


వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, గుమ్ముల మోహన్‌రెడ్డి, రమేష్

నల్లగొండ టౌన్ : జర్నలిస్టులకు ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. స్థానికంగా ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఐకాన్ ఆస్పత్రి వారి సహకారంతో శుక్రవారం జర్నలిస్టులకు నిర్వహించిన వైద్యశిబిరాన్ని ఆయన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. ఉచిత వైద్య శిబిరాన్ని జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ శశాంక్, డాక్టర్ రవిశంకర్, సాయి మౌనిక, శశీంద్ర, సాయి లావణ్య, బచ్చు రాజేందర్ ప్రసాద్, సైదులు, గంజి రాము, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు పులిమామిడి మహేందర్‌రెడ్డి, గాదె రమేష్, పయ్యాం, టీయుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు గుండెబోయిన జయశంకర్, వెంకట్‌రెడ్డి, హరిప్రసాద్, జానయ్య, మేకల రమేష్, మసూద్, రమేష్, చింత యాదగిరి, కత్తుల యాదగిరి, మధు, శివ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు ఓటును వినియోగించుకోవాలి

నల్లగొండ : త్వరలో జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హత గల ఉపాధ్యాయులందరూ తమ ఓటును వినియోగించుకోవాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి డా.కొలిపాక వెంకటస్వామి అన్నారు. శుక్రవారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటు హక్కు నమోదు కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పాలిటెక్నిక్ కాలేజీ, ఎంజీ యూనివర్సిటీ, ఆయా ప్రభుత్వ ప్రైవేట్, పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ఓటు నమోదు చేయించడంతో పాటు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరసింహరావు, సైదులు, యాదగిరి, ఎన్.సైదులు, నరసింహ, చంద్రశేఖర్, యాదగిరి, అనితకుమారి, ఆనంద్, రవి తదితరులు పాల్గొన్నారు.


ఓటు నమోదు పత్రాలు అందజేస్తున్నవెంకటస్వామి

ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక


ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు

నల్లగొండ టౌన్ : పట్టణంలో ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో క్లబ్ నూతన కార్యవర్గాన్ని సీనియర్ జర్నలిస్టులు గార్లపాటి కృష్ణారెడ్డి, చింతకింది గణేష్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా గార్లపాటి కృష్ణారెడ్డి, గౌరవ సలహాదారులుగా పి.ప్రభాకర్‌రెడ్డి, పి.మట్టయ్య, డి.సత్యనారాయణరెడ్డి, రాతికింది అంజయ్య, పసుపులేటి కిరణ్, ఎం.యాదగిరి, వెంకటేశ్వర్లు, విజయ్, సాదత్‌అలీ, మామిడి దుర్గాప్రసాద్, సోమ చంద్రశేఖర్, జుబేర్‌అహ్మద్, వీరస్వామి, అధ్యక్షుడిగా ఏరెడ్ల చంద్రశేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వంగాల శ్రీనివాసరెడ్డి, గుండాల యాదగిరి, ఉపాధ్యక్షులుగా కట్ట సుధాకర్, విజయ్‌భాస్కర్, జిల్లా యాదయ్య, అశ్వక్ మహ్మద్, మదనాచారి, సయ్యద్ జాకిర్‌అలీ, సంయుక్త కార్యదర్శులుగా కంది భజరంగ్‌ప్రసాద్, ఉపేందర్‌కుమార్, మీసాల శ్రీనివాస్, కోమటిరెడ్డి రవీందర్, సయ్యద్, రామకృష్ణ, మంజుల, జూలకంటి అశోక్, లింగయ్య, కిరణ్‌రెడ్డి, ఈసీ మెంబర్లుగా కృష్ణ, సత్యనారాయణ తదితరులు ఎన్నికయ్యారు.

ఘనంగా ఏఐటీయూసీ, డీవైఎఫ్‌ఐ ఆవిర్భావ దినోత్సవం



నల్లగొండ టౌన్ : ఏఐటీయూసీ జెండావిష్కరణ చేస్తున్న పల్లా దేవేందర్‌రెడ్డి


మునుగోడు : డీవైఎఫ్‌ఐ జెండాను ఎగురవేస్తున్న నాయకులు

నల్లగొండ టౌన్ : పట్టణంలో ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి పాల్గొని జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. దేశంలో ఏర్పడిన మొదటి కార్మిక సంఘం ఏఐటీయూసీ అని తెలిపారు. సంఘం నిరంతరం కార్మికుల సంక్షేమం కోసం వారి హక్కుల కోసం పోరాడుతుందన్నారు. కార్యక్రమంలో కేఎస్.రెడ్డి, విశ్వనాథుల లెనిన్, బి.వెంకటయ్య, గుండె రవి, ఏవిల్ల యాదయ్య, నరేందర్, యాదయ్య, పుల్లారావు, దుబ్బాక యాదయ్య, జానయ్య, యూసుఫ్, మదార్, అంజయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు.

మునుగోడు : మండలంలోని కల్వకుంట్ల గ్రామంలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్‌ఐ) 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో సంఘం జెండాను ఎగురవేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కట్ట అంజనేయులు, పగిళ్ల మధు, చికూరి భిక్షం, కట్ట వెంకన్న, కుక్కల మహేష్, చేకూరి ప్రేమ్‌సాగర్, బొందు శివ తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై టపాసుల మోత

నల్లగొండ క్రైం : దీపావళి పండుగ సందర్భంగా పట్టణంలో గురు, శుక్రవారాల్లో టపాసుల మోత మోగింది. ఈ శబ్దంతో పలువురు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. పట్టణంలోని ప్రధాన రహదారులు, వీధుల్లో రోడ్లపై భారీ శబ్దం వచ్చే టపాసులు కాల్చి విసిరేయడంతో వచ్చిపోయే వాహనదారులపై పడడంతో వారు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. గర్భిణులు, చిన్నారులు, గుండె వ్యాధిగ్రస్తులు, వృద్ధులు టపాసుల శబ్దాలతో ఇబ్బందులు పడ్డారు. పలువురు వాహనదారులు వాగ్వాదానికి దిగిన ఘటనలు చోటు చేసుకున్నాయి.

యువకుల బైక్ రైడింగ్..

పట్టణంలోని అన్ని ప్రధాన రహదారుల్లో బైక్ రైడింగ్‌తో యువకులు తీవ్ర శబ్దం చేస్తూ వాహనాలు నడపడంతో పాదచారులు భయాందోళనకు గురయ్యారు. వాహనాల సైలెన్సర్ శబ్దం పెంచుతూ హారన్ కొడుతూ పోకిరి యువకులు రోడ్లపై వాహనాలు నడపడంతో ఇతర వాహనదారులు, మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలో పోలీస్ పెట్రోలింగ్ ఎక్కడా కనపడకపోవడంతో యువకుల ఆగడాలు మితిమీరిపోయాయి.

సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం

నల్లగొండ : అన్నమ్మ పేరుతో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని పాస్టర్ కట్ట మోజేష్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని బీటీఎస్ షోలేము చర్చిలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, కాంగ్రెస్ జిల్లా నాయకుడు రేఖల భద్రాద్రి సతీమణి రేకల అన్నమ్మ జ్ఞాపకార్థ కూటమి నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం పాస్టర్లు ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో రేకల భద్రాద్రి కుటుంబ సభ్యులు రేకల సునీల్, శైలజ, పాస్టర్లు ఉన్నారు.

కొవ్వొత్తుల ప్రదర్శన

చిట్యాల : మహిళలు, విద్యార్థినులపై జరుగుతున్న దాడులను, వేధింపులను ప్రభుత్వాలు అరికట్టాలని ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజు డిమాండ్ చేశారు. పట్టణంలో శుక్రవారం ఆడపిల్లల ను బతకనివ్వాలి – చదవనివ్వాలని కోరుతూ కొవ్వొత్తుల ప్రదర్శన చేపట్టారు. కార్యక్రమంలో బాలనర్సమ్మ, జిట్ట యాదమ్మ, పాల వరలక్ష్మి, చేగూరి కవిత, లక్ష్మమ్మ, యాదమ్మ పాల్గొన్నారు.